నినాదం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం
2 ఆగస్టు 2024
తెలంగాణ ప్రాంతీయం

## నిధి విత్తనం, జన చైతన్యమే వటవృక్షం



**మునగాల,ఆగస్టు1(నినాదం న్యూస్):** నిధి విత్తనం, జన చైతన్యమే వటవృక్షం ఆకుపచ్చని తెలంగాణ ధ్యేయంగా,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, ప్రగతితో పాటు, పర్యావరణ పరిరక్షణకు సమప్రాధాన్యత ఇవ్వాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందా లాల్ పవార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని కృష్ణానగర్, బరాఖత్ గూడెం గ్రామాలలోని సంపద వనాలను జిల్లా కలెక్టర్ తేజస్ నందా లాల్ పవార్ ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ -మిగతా 2లో



- ప్రైవేటు పాఠశాలల ప్రభావమా?
- ప్రభుత్వ నిర్లక్ష్యం కారణమా?
- తాండాలలో మూతబడిన పాఠశాలలు
- విద్యార్థులున్న సరిపడా పంతుల్లులేని పాఠశాలలు కొన్ని




# మూతబడి... తెరుచుకునేదెలా?

**కొడంగల్ ఆగష్టు 1 నినాదం న్యూస్ :** అందరికీ అందుబాటులో విద్యనందించాలనీ,ప్రతి గ్రామం, ప్రతి తాండలో పాఠశాల ను నెలకొల్పి విద్యనందించాయి ప్రభుత్వాలు. విద్యనందించాలనే ఉద్దేశంతో లక్షల డబ్బులు వెచ్చించి నిర్మించిన కొన్ని పాఠశాలలు ప్రస్తుతం మూతబడ్డాయి అంటే చెప్పుకోడానికి ఆశ్చర్యం కలిగిస్తుంది.గతంలో పాఠశాల భవనం మంజూరు చేయాలని గ్రామ సర్పంచ్,గ్రామస్థులు నాయకులకు,అధికారులకు వినతిపత్రాలు సమర్పించేది.ఆవిధంగా ప్రభుత్వ సొమ్ముతో నిర్మించిన కొన్ని పాఠశాలలు మూతపడ్డాయి. పాఠశాలల్లో విద్యార్థులు లేక మూతబడినవి కొన్ని అయితే విద్యార్థులు ఉన్నప్పటికీ సరిపడా ఉపాధ్యాయులు లేని పాఠశాలలు కొన్ని ఉన్నాయి.ఒకవైపు ప్రైవేటు పాఠశాలలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తూ, అధిక ఫీజులు వసూలు చేస్తూ, బ్యాగుల మోతతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నప్పటికీ ప్రైవేటు పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరుగుతోంది. ప్రైవేటు పాఠశాలల సంఖ్య పెరుగుతోంది. కానీ ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం,వంటి అనేక రకాల సదుపాయాలు కల్పించినప్పటికీ కొన్ని పాఠశాలలు మూతపడడం గమనార్హం.ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులు ఆసక్తి చూపడం లేదా?లేకపోతే నాణ్యమైన విద్య అందడం లేదా?లేకపోతే ప్రభుత్వం ఇంకేమైనా నూతన విద్యావిధానాలు చేపట్టాలా?అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.డబ్బులు ఎన్నైనా సరే అంటూ ప్రైవేటు స్కూల్ కు ఎందుకు పంపుతున్నరు?ప్రైవేటు పాఠశాలలు నిలదొక్కుకోవడానికి కారణం విద్యార్థుల తల్లిదండ్రులు ఆసక్తి నా లేకపోతే నాణ్యమైన విద్యనందించడంలో -మిగతా 2లో

### ముఖ్యమంత్రి మహిళలకు
## బహిరంగ క్షమాపణ చెప్పాలి



**మెదక్ ప్రతినిధి ఆగస్టు 1 (నినాదం న్యూస్):** మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో గులాబీ దళం భగ్గుమన్నది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల ఎమ్మెల్యే ల పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనుక్కు తీసుకోవాలని బారాస నేతల డిమాండ్ చేశారు. నర్సాపూర్ నియోజకవర్గంలోని బారాస క్యాంపు కార్యాలయం నుండి బారాసనేతలు ర్యాలీగా హైదరాబాద్ మెదక్ ప్రధాన రహదారిపై బయట నుంచి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యుండి మహిళలను కించపరిచే విధంగా వాక్యాలు చేయడం సరైనది కాదని, ఒక ముఖ్యమంత్రి ఇలాంటి మాటలు అనడం సమాజంలోని మహిళని చిన్నచూపు చూసే విధంగా ఉందని, మహిళలందరికీ ముఖ్యమంత్రి బహిరంగ క్షమాపణ చెప్పాలని అన్నారు. తదనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.



### ఇన్నాళ్లు మాదిగ సామాజిక వర్గాన్ని
## మోసం చేసిన బిఆర్ఎస్

- ఇన్నాళ్లు మాదిగ సామాజిక వర్గాన్ని మోసం చేసిన బిఆర్ఎస్
- ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం
- అన్ని రాష్ట్రాల కంటే ముందు తెలంగాణలోనే వర్గీకరణకు ముఖ్యమంత్రి కృషి
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు



**కరీంనగర్, ఆగస్టు 1(నినాదం న్యూస్):** ఎస్సీ వర్గీకరణ పేరుతో మాదిగ సోదరులను ఇన్నాళ్లు బీఆర్ఎస్ మోసం చేసిందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఆరోపించారు. గురువారం మీడియాకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.ఎస్సీ వర్గీకరణకు -మిగతా 2లో

### ప్రభుత్వ ఇంటర్, డిగ్రీ కళాశాల వద్ద
## ఆర్టీసీ బస్సులను ఆపాలని ఎస్ఎఫ్ఐ నిరసన

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 1 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ ప్రభుత్వ ఇంటర్ డిగ్రీ కళాశాల వద్ద ఆర్టీసీ బస్సులను విధిగా ఆపేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులను కోరుతూ ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ఫ్లెక్సీలు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు జి కార్తీక్ మాట్లాడుతూ ఇంటర్ డిగ్రీ కళాశాలకు వచ్చే విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కల్పించకుండా ఉండే విధంగా కళాశాల విద్యార్థులకు ప్రత్యేకంగా కళాశాల వద్ద బస్ స్టాప్ ను ఏర్పాటు చేస్తే విద్యార్థులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని వివరించారు. ఆర్టీసీ అధికారులు ఈ విషయంపై స్పందించి ప్రభుత్వ కళాశాల వద్ద విధిగా బస్సులు ఆపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బస్సులు కళాశాలకు




చాలా దూరంలో ఆగడం వలన విద్యార్థులు తరగతులు మిస్ అవుతున్నారని, అధిక జనసంచారం కారణంగా ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రమాదకరమైన రీతిలో ఫుట్ బోర్డింగ్ చేస్తూ ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. ఈ మేరకు, జీడిమెట్ల డిపో చీఫ్ మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. డిమాండ్లను నెరవేర్చక పోతే జీడిమెట్ల బస్సు డిపో ఎదుట నిరసన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నేతలు మండల ప్రధాన నాయకుడు బగత్, మండల నాయకులు అజయ్, రాజేష్, లడ్డూ, మరియు కృత్బుల్లాపూర్ మండల నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లు సుప్రీంకోర్టు తీర్పు పట్ల హర్షం



**అల్వాల్, ఆగస్టు 1 (నినాదం న్యూస్):** ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణ పై 30 ఏళ్లుగా ఏ బి సి డి వర్గాలుగా విభజించాలని పోరాడుతున్న మందకృష్ణ మాదిగ పోరాట ఫలితంగా గురువారం సుప్రీం కోర్టు చారిత్రాత్మకమైన తీర్పు నిచ్చింది. ఉపవర్గీకరణ చేసేందుకు రాష్ట్రాలకు అధికారం ఉందని , కోటాలో సబ్ కోటా తప్పు కాదని తీర్పు చెప్పింది. ఈ తీర్పుపై మాదిగ సామాజిక వర్గాలు, పార్టీలకు అతీతంగా సంతోషాన్ని వ్యక్తం చేశాయి. గురువారం ఈ మేరకు అల్వాల్ సర్కిల్ వద్ద అంబేద్కర్ కు పూలమాలలు వేసి సంతోషం వ్యక్తం చేశారు. వర్గీకరణ కోసం పోరాడి సాధించిన ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు మంద కృష్ణ మాదిగ కు పాలాభిషేకం చేసి అభినందనలు తెలిపారు. ఈ తీర్పుతో అనగారినవర్గాల వారికి మరిన్ని ప్రయోజనాలు చేకూరుతాయని మాదిగ సామాజిక వర్గాల నాయకులు అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సూర్య కిరణ్ శివకుమార్ ,ప్రభాకర్, ముత్యాలు, శంకర్ ,ప్రకాష్, రాజు, లింగాల శంకర్ ,దయాకర్, గాయత్రి ,బాల మల్లేష్, సత్యనారాయణ ,భగవాన్, విష్ణు, బాలి ,బాలకృష్ణ, మనోహర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలి

### -కార్పొరేటర్ రాజ్ రాజేంద్రనాథ్



**అల్వాల్, ఆగస్టు 1 (నినాదం న్యూస్) :**
అల్వాల్ సర్కిల్ 133 మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్.రాజ్ జితేంద్రనాథ్ యాంటీ లార్వా ఆపరేషన్స్, ఫోగింగ్ డెంగ్యూ కేసుల నియంత్రణ గురించి సంబంధించి 133 వ డివిజన్ ఎంటమాలజీ సిబ్బంది అల్వాల్ అసిస్టెంట్ ఎంటమాలజిస్ట్ తో సమావేశం నిర్మించారు. అదే విధంగా అల్వాల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కార్పొరేటర్ చెరువులలో గల గుర్రపు డెక్క తొలగింపు అడగగా, ఈ నెల మొదటి వారం లోగా గుర్రపు డెక్క తొలగింపు పనులను ప్రారంభిస్తామని కార్పొరేటర్. కు డిసి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో ఏ ఎం హెచ్ వో మంజుల, శానిటేషన్ సుప్రవేశం ప్రభాకర్, ఈ ఎఫ్ ఏ రాజు, ఎస్ఎఫ్ఏ వెంకటేష్ పాల్గొన్నారు.

## క్రీడలలో రాణించి జిల్లాకి మంచి పేరు తేవాలి!

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 01(నినాదం న్యూస్ ):**



కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం లో గురువారం రోజున నెట్ బాల్ క్రీడలో రాణించి జిల్లాకి మంచి పేరు తేవాలని నెట్ బాల్ జిల్లా అధ్యక్షులు అలీ బీన్ అహ్మద్ అన్నారు. నెట్ బాల్ పోటీలలో జాతీయ స్థాయిలో రాణించి సిల్వర్ మెడల్ సాధించిన క్రీడాకారులు కీర్తన,ప్రణీత్ లను శాలువాతో ఘనంగా సన్మానించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెట్ బాల్ పోటీలలో రాష్ట్ర ,జాతీయ ,అంతర్జాతీయ స్థాయిలలో రాణించి జిల్లాకి మంచి పేరు తేవాలని అన్నారు,విద్యార్థులు విద్య తో పాటు క్రీడలలో రాణించాలని అన్నారు,ఈ కార్యక్రమంలో నెట్ బాల్ జిల్లా సెక్రటరీ తిరుపతి, కోచ్ లు హరీష్,ప్రభాకర్,ఏడుకొండలు పాల్గొన్నారు.

# మూతబడి...తెరుచుకునేదెలా?

**మొదటి పేజీ తరువాయి....** ప్రభుత్వ వైపల్యమా? కారణాలేమైనప్పటికీ ప్రైవేటు పై వ్యామోహం పెరిగిందనే చెప్పవచ్చు.
కోడంగల్ నియోజకవర్గ పరిధిలోని ఉమ్మడి బొంరాస్ పేట్ మండలం లోని మైసనొంపు తాండ, మల్లెవాని కుంట తాండ, గట్టెగాని తాండ, పాలబాయి తాండ, రోటిబండ తాండ, సోమ్లానాయక్ తాండ, వాల్యానాయక్ తాండ లలో విద్యార్థులు లేకపోవడంతో పాఠశాలలు మూతపడ్డాయి.అతితక్కువ మంది విద్యార్థులు రావడంతో ఈ పాఠశాలలను సమీపంలో ని మెరుగైన పాఠశాలకు విద్యార్థులను పంపించి,ఇక్కడి ఉపాధ్యాయులను అవసరమైన చోట డిప్యుటేషన్ పై పంపించారు. ప్రాథమిక పాఠశాల ల పరిస్థితి ఇలా ఉంటే ఉమ్మడి బొంరాస్ పేట్ మండల కేంద్రానికి 22 కిమీ. ల దూరంలో ఉన్న మారుమూల గ్రామమైన అల్లిఖాన్ పల్లి,మరియు మహంతి పూర్ గ్రామాల్లో ఉన్న అప్పర్ ప్రైమరీ పాఠశాలలో ఏడు తరగతులకు ఇద్దరు చొప్పున ఉపాధ్యాయులు ఉన్నారు.అల్లిఖాన్ పల్లి గ్రామంలో ఏడు తరగతులకు కలిపి 150 మంది విద్యార్థులు ఉండగా ఇద్దరే ఉపాధ్యాయులు ఉన్నారు. సరిపడా ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులకు నష్టం జరుగుతుందని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన చెందుతున్నారు.ఇదిలా ఉండగా బొంరాస్ పేట్ మండలం లోని రేగడిమైలారం గ్రామం కొడంగల్ పట్టణానికి కూతవేటు దూరంలో ఉంది.కర్ణాటక-హైదరాబాద్ జాతీయ రహదారిపై ఉంది. ఈ గ్రామంలో గత కొన్ని సంవత్సరాల క్రితం ప్రాథమికోన్నత పాఠశాలను ఉన్నత పాఠశాల గా అప్ గ్రేడ్ చేశారు. ఉన్నత పాఠశాలలో ఆరు నుంచి పది తరగతులు, ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి ఐదు తరగతులు గా ఒకే ప్రహారి గోడలో కొనసాగుతున్నాయి. ఇక్కడ ఉన్నత పాఠశాల కు ప్రధానోపాధ్యాయులు ఒక్కరు మాత్రమే ఉన్నారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులే ఉన్నత పాఠశాలలో మరియు ప్రాథమిక పాఠశాలలో తరగతులు బోధిస్తున్నారు.ఇప్పటికే పలుమార్లు అధికారులకు, నాయకుల కు విన్నవించుకున్నప్పటికీ ఉపాధ్యాయ పోస్టులు ఒక్కటి కూడా మంజూరు చేయలేదు. దీంతో విద్యార్థులకు సరైన విద్య అందడం లేదని చాలా మంది తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

**ముఖ్యమంత్రిపైనే ఆశలు...**

ఇప్పటి దాకా కొడంగల్ ప్రాంతం విద్య, వైద్యం, ఉద్యోగం వంటి అన్ని రంగాల్లో వెనకబడిపోయింది. ఎవరికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఆశించిన మేర అవకాశాలు దక్కలేదు. అంత తూతూ మంత్రంగానే కొనసాగింది. మొదటిసారిగా ఈ ప్రాంతం నుండి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఎన్నికవ్వడం పట్ల ప్రజలు అనేక రకాల సమస్యలు తీరుతాయనే ధీమాతో ఉన్నరనేది పచ్చినిజం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతీసుకుని మూతబడిన ప్రభుత్వ పాఠశాలలు తెరిపించాలనీ,సరిపడా ఉపాధ్యాయులను నియమించి, ఉపాధ్యాయుల కొరతను తీర్చాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఆశిస్తున్నారు.

**విద్యార్థులు లేకనే కొన్ని లిపాఠశాలలు మూతపడ్డాయి**
**-ఎంఈఓ రాంరెడ్డి**

కొన్ని తాండాలలో విద్యార్థులు లేకపోవడంతో పాఠశాలలు మూతపడ్డాయి. దీంతో అక్కడి ఉపాధ్యాయులను అవసరమైన చోట కు డిప్యుటేషన్ పై పంపించడం జరిగింది.విద్యార్థులు వస్తే మాత్రం ఉపాధ్యాయులను మళ్ళీ తమ పాఠశాలలకు పంపిస్తాం....

**బడిబాట వట్టిదేనా?**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి సంవత్సరం జూన్ మాసంలో బడిబాట కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతుంది. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఈసంవత్సరం తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల సౌకర్యం, మైనర్ రిపేర్ వర్క్ వంటివి చేయించాలని ప్రత్యేక నిధులు కేటాయించి పాఠశాల ప్రారంభం నాటికి పూర్తి చేశారు. ఈ పనులు పూర్తి జరిగిందా లేదా అని జిల్లా కలెక్టర్లు కూడా తనిఖీ చేశారు. బడిబాట కార్యక్రమం చేపట్టినా,ప్రత్యేక నిధులు కేటాయించి మైనర్ రిపేర్ వర్క్ లు చేయించినా కూడా పాఠశాలలు మూతబడ్డాయి అంటే ఇదంతా వ్యర్థమేనా? అనే ఆశ్చర్యం కలుగుతుంది. మొత్తానికి ప్రైవేటు పాఠశలలపై తల్లిదండ్రులు వ్యామోహం చూపుతున్నారు అనేది స్పష్టంగా కనబడుతోంది.

# ఇన్నాళ్లు మాదిగ సామాజిక వర్గాన్ని మోసం చేసిన బిఆర్ఎస్

**మొదటి పేజీ తరువాయి....**
సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం హర్షనీయమని, ఈ తీర్పును స్వాగతిస్తున్నానని పేర్కొన్నారు.ఏబిసిడి వర్గీకరణ ఇతర రాష్ట్రాల కంటే తెలంగాణలో మొట్టమొదల అమలు చేస్తామని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించడం అభినందనీయమని తెలిపారు. ఇప్పటికే ప్రకటించిన ఉద్యోగాల్లో అమలు చేస్తామని తెలుపడం దీంతో పాటు అవసరమైతే ఆర్డినెన్స్ తీసుకొస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం మంచి నిర్ణయమని పేర్కొన్నారు. మాదిగ సోదరులకు న్యాయం చేసే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. వర్గీకరణ పేరుతో మాదిగ సోదరులను బీఆర్ఎస్ మోసం చేసిందని విమర్శించారు.గతంలో మాదిగ ఉప కులాల వర్గీకరణ కోసం ఆ సమయంలో ఎమ్మెల్యేగా ఉన్న, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే సంపత్ కుమార్ ను శాసనసభ నుంచి బీఆర్ఎస్ బహిష్కరించిందని పేర్కొన్నారు.ఈ విషయాన్ని స్వయంగా ముఖ్యమంత్రి శాసనసభలో ప్రకటించారని చెప్పారు. వర్గీకరణ కోసం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తామని చెప్పి మాదిగ సోదరులను బీఆర్ఎస్ ఇబ్బందులు పాలు చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ్ఞా నరసింహ నేతృత్వంలో ఎమ్మెల్యేల బృందం, అడ్వకేట్ జనరల్ ను ఢిల్లీకి పంపించిందని తెలిపారు. న్యాయ కోవిదులతో మాట్లాడి సుప్రీంకోర్టులో బలమైన వాదనలు వినిపించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేసిందని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వ పోరాట ఫలితంగానే సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పునిచ్చిందని పేర్కొన్నారు. మాదిగ సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా న్యాయం చేస్తుందని వెలిచాల రాజేందర్ రావు ధీమా వ్యక్తం చేశారు.

# నిధి విత్తనం, జన చైతన్యమే వటవృక్షం

**మొదటి పేజీ తరువాయి...** పర్యావరణ పరిరక్షణ కు ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం హరిత హారం అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, హరితహారంలో అందరూ భాగస్వామ్యమై, మొక్క లు నాటి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.పచ్చదనం భవిష్యత్ తరాలకు వరమని, ప్రకృతి సంపదను కాపాడడం ముఖ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో హరిత ఉద్యమం నిరంతర ప్రక్రియగా కొనసాగాలి. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు, వాతావరణం పరంగా వస్తున్న సమస్యల దృష్ట్యా చూసినా,మనకు మంచి వర్షాలు పడాలన్నా, కాలుష్యం తగ్గాలన్నా హరితహారం నిరంతర ప్రక్రియగా కొనసాగాలి. పచ్చదనంపై ఇప్పటికే ప్రజల్లో అవగాహన పెరిగింది. మరింత పెరగాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆంజనేయులు,ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్,ఎంపీఓ భూపాల్ రెడ్డి, కృష్ణానగర్ పంచాయతీ కార్యదర్శి అనిత, శైలజ, వెంకటేశ్వర్లు బరాఖత్ గూడెం ఫీల్డ్ అసిస్టెంట్ సులోచన తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ సెలూన్‌లకు అనుమతులు ఇవ్వద్దు



**అల్వాల్, ఆగస్టు 01 (నినాదం న్యూస్):** అల్వాల్ మున్సిపల్ సర్కిల్ పరిధిలో కార్పొరేట్ సెలూన్ లను తెరవడానికి అనుమతి ఇవ్వ వద్దని అల్వాల్ కంటోన్మెంట్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు కోరారు. గురువారం అల్వాల్ సర్కిల్ మున్సిపల్ కార్యాలయంలో అల్వాల్ కంటోన్మెంట్ పరిధి ప్రాంతాలలో కార్పొరేట్ సెలూన్ లకు పర్మిషన్ లు ఇవ్వవద్దని అల్వాల్ మున్సిపల్ ఉప కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డికి కలిసి వినపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ అల్వాల్ సర్కిల్, కంటోన్మెంట్ ప్రాంతాలలో నివసించేవారుమని, కరోనా కష్టకాలం నుండి తమ వ్యాపారం దయనీయంగా ఉందని వాపోయారు. కార్పొరేట్ సెలూన్ రావడంతోటి తమ కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేటర్ సెలూన్ లకు అనుమతులు ఇవ్వవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ కంటోన్మెంట్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు బిబి అశ్విన్ నాయి, ఎస్ రవి, ఏ శ్రావణ్, ఎం బాలంబి, బ్రహ్మం, ప్రవీణ్ నాయి, శ్రీనివాస్ నాయి, నరసింహ నాయి, ఎస్ మల్లికార్జున్ నాయి, హనుమంతునాయి, నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ పట్టణ సీఐ బొల్లం రమేష్ బదిలీ




**జమ్మికుంట, ఆగస్టు 1(నినాదం న్యూస్):** హుజురాబాద్ పట్టణ సీఐ బొల్లం రమేష్ ను బదిలీ చేస్తూ కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి ఒక ప్రకటన విడుదల చేశారు. హుజురాబాద్ పట్టణ సీఐగా బాధ్యతలు నిర్వహించిన బొల్లం రమేష్ కరీంనగర్ సిసిఎస్ కు బదిలీ అయ్యారు. కరీంనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న జి తిరుమల గౌడ్ హుజురాబాద్ సిఐ గా బదిలీపై రానున్నారు. గురువారం రాత్రి బదిలీ ఉత్తర్వులు వెలుపడ్డాయి. గతంలోనే హుజురాబాద్ సిఐ బొల్లం రమేష్ బదిలీపై వెళ్తున్నారని మీడియాలో వార్తలు రాగా అప్పుడు సిపి రమేష్ ను బదిలీ చేయలేదు. ఎట్టకేలకు బొల్లం రమేష్ కరీంనగర్కు బదిలీ పై వెళ్తున్నారని అధికారికంగా ప్రకటన వెలుబడింది.

## అనాధ వ్యక్తికి సేవలు చేసిన ప్రవీణ్



**కొడంగల్ ఆగష్టు 1 నినాదం న్యూస్:** అమ్మానాన్న ఫౌండేషన్ ద్వారా చుట్టుపక్కల వారికి తనదైన శైలిలో సహాయపడుతూ ప్రజల మన్ననలు పొందుతున్న ఫౌండేషన్ నిర్వాహకులు ప్రవీణ్ మరోసారి అనాథను అక్కున చేర్చుకున్నారు. మతిస్థిమితం కోల్పోయిన వ్యక్తి కోడంగల్ బస్టాండ్, చౌరస్తాలో చాలా రోజుల నుండి తిరుగుతూ,అపరిశుభ్రంగా ఉండడం గమనించిన ప్రవీణ్ ఆ వ్యక్తి ని చేరదీసి అతడికి హేర్ కటింగ్స్, క్షవరం,తలస్నానం చేయించి, కొత్త దుస్తులు తొడిగించి, భోజనం అందించి, తన మానవత్వాన్ని చాటుకున్నారు.

## విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండి ఉన్నత శిఖరాలను ఎదగాలి

### జీడిమెట్ల డి ఐ కనకయ్య



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 1 (నినాదం న్యూస్):** భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యుఎస్ఎఫ్ఐ) మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జీడిమెట్ల డి ఐ కనకయ్య చేతుల మీదుగా డ్రగ్స్ కు వ్యతిరేకంగా ముద్రించిన మత్తుపదార్థాలకు దూరంగా ఉండండి బంగా రు బాటలు వేయండి అనే పోస్టర్లు డిఐ చేతుల మీదుగా వారి కార్యాలయంలో ఆవిష్క రించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ గంజాయి లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి వారి లక్ష్యాలను అధిగమించే విధంగా కష్టపడాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదిగి వారి కుటుంబానికి, దేశానికి మంచి పేరు తెచ్చే విధంగా క్రమశిక్షణకు మారుపేరుతో ఉండాలని సూచిం చారు. విద్యార్థి సంఘాలుగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా అభినంద నీయమని ఇలాంటి కార్యక్రమాలను విద్యార్థుల్లోకి మరింత చురుగ్గా తీసుకుపోవాలని వివరించారు. భవిష్యత్తులో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించాలని అన్నారు. విద్యార్థులు పాఠ్యపుస్తకలతో పాటు క్రమశిక్షణను నేర్చుకోవాలని మద్యం, మత్తు పానీ యాలు వ్యతిరేకించే ప్రతి కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని అన్నారు. ఈ పోస్ట ఆవిష్కరణ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ఎం చంద్రకాంత్ నాయకులు మధు, గణేష్ , పాల్గొన్నారు.

# పనిని ప్రాణంగా ప్రేమించే అధికారి నాగరాజు

### మెదక్ అదనపు కలెక్టర్ డి.వెంకటేశ్వర్లు, మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు




**మెదక్ ప్రతినిధి ఆగస్టు 1 (నినాదం న్యూస్):** మెదక్ జిల్లా డివైఎస్ఓ గా ఆర్. నాగరాజు మూడేళ్ల పాటు సమర్థవంతంగా విధులు నిర్వహించారని జాయిం ట్ కలెక్టర్ డి.వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమం తరావు అన్నారు. గురువారం స్థానిక టిఎన్ జిఓ భవన్ లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని నాగరాజు సేవలను కొనియా డారు. మూడేళ్ల సమయంలోనే ఎన్నో నిధులు తీసుకువచ్చరన్నారు.. నిర్వహిం చిన విధుల పట్ల అంకితభావంతో పనిచేసి.. డివైఎస్ఓ గా సమర్థవంతంగా విధులు నిర్వహించినందుకు గాను స్పోర్ట్స్ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. నాగరాజుకు ఏ పని కేటా యించిన నిజాయితీతో పనిచేసేవారని కొనియా డారు. భవిష్యత్తులో కచ్చి తంగా నాగరాజు సేవలు ఉపయోగించుకుం టామని అన్నారు. స్టేడియం అభివృద్ధి ఎంతో కష్టపడ్డారని,స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేసి ఎంతో మందికి ఉపాధి కల్పించాలన్నారు ఇలాంటి అధికారులు ఉండడం. మంచి పరిణామం అని కొనియాడారు. మెదక్ జిల్లాలో క్రీడాకా రులకు, క్రీడల అభివృద్ధి కొరకు ఎనలేని సేవలు అందించారన్నారు. క్రీడల కోసం, క్రీడాకా రుల కోసం ముందుండి నడిపించే స్పోర్ట్స్ ఫౌండేషన్ క్రీడల అభివృద్ధికి తోడ్పడిన నాగరాజును సన్మానించడం వల్ల క్రీడలను, క్రీడాకా రులను గౌర వించినట్టు అవుతుందన్నారు. అలాగే ఇటీవలే నూతనంగా మెదక్ జిల్లా డివైఎస్ఓగా పూర్తి బాధ్యతలు తీసుకున్న వై.దామోదర్ రెడ్డి కి స్వాగత కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డివైఎస్ఓ డి.దామోదర్ రెడ్డి, టిఎన్ జిఓ అధ్యక్షులు నరేందర్, స్పోర్ట్స్ ఫౌండేషన్ ఫౌండర్ బివి శివశంకర్ రావు మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ సిద్దార్థ్ విద్య సంస్థల చైర్మన్ శ్రీనివాస్ పియిటి అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు శ్రీనివాస్ రావు భట్టి ఉదయ్.మాట్లాడుతూ వారి సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు ఎం ఎల్ న్ రెడ్డి అధ్యక్షుడు జుభేర్ హైమద్..కార్యదర్శి నందిని శ్రీను.చకిలం శ్రీను, కొండ శ్రీను, అర్జున్,ఒమర్, నవీన్, శేఖర్, శివ నాగ్, శ్రవణ్, మొయిస్. కౌన్సిలర్లు.. లతో పాటు పీడీలు, పీటీలు, క్రీడాకారులు క్రీడా అభిమానులు విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరైనారు.

# సుప్రీంకోర్టు తీర్పుతో నెరవేరిన మాదిగల కల

### ద్రావిడ సాహిత్య కళా మండలి అధ్యక్షులు రామంచ భరత్



**జమ్మికుంట, ఆగస్టు 1(నినాదం న్యూస్)** మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఏబిసిడి వర్గీకరణ కోసం మూడు దశాబ్దాలుగా చేసిన అలుపెరుగని పోరాటాలు నేడు సుప్రీంకోర్టు తీర్పుతో 59 మాదిగ ఉపకులాలలో సంతోషాలు నిండుకున్నాయని ద్రావిడ సాహిత్య సాంస్కృతిక కళామండలి వ్యవస్థాపక అధ్యక్షులు రామంచ భరత్ ఒక ప్రకటనలో తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ 1994 జూలై 7వ తారీఖు నాడు ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో రిజర్వేషన్ ఫలాలు 59 మాదిగ ఉపకులాలకు సమానంగా దక్కాలని ఏడుగురుతో మొదలైన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సుదీర్ఘంగా 30 సంవత్సరాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో అలుపెరుగని పోరాటం చేసి అనేక విజయాలు సాధించి ఎన్నో అవమానాలు ఎన్నో ఆటుపోటులు ఎదుర్కొని మొక్కవోని ధైర్యంతో మాదిగల్లో చైతన్యం నింపిన మందకృష్ణ మాదిగ చేసిన అలుపెరుగని పోరాట ఫలితమే సుప్రీంకోర్టు ఏబిసిడి వర్గీకరణకు అనుకూలంగా తీర్పునిచ్చిందని ఆయన అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ కెరటం డిబిఎస్ఏ, డిఎంఎస్ఏ డ్రీమ్ డ్రం, బహుజన యాది సభ సంఘాల వ్యవస్థాపకులు డాక్టర్ నలిగంటి శరత్ చమార్ ద్రావిడ సాహిత్య సాంస్కృతిక కళామండలి వ్యవ స్థాపక అధ్యక్షుడు రామచ భరత్ అన్నారు. 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో రిజర్వేషన్ల ఫలాలు సమానంగా అందక విద్యకు ఉద్యోగా లకు రాజకీయ రంగాలకు దూరమై ఒక్క తరం నష్టపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 2000 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అమలైన ఎస్సీ వర్గీకరణతో దాదాపు 22 వేల ఉద్యోగాలు మాదిగలకు దక్కాయని అదే విధంగా అనేక రంగాలలో లబ్ధి పొందారని వారు గుర్తు చేస్తూ వర్గీకరణను అమలు చేసిన ఆనాటి ఉమ్మ డి ఆంధ్రప్రదేశ్ దూర దృష్టితో ఎస్సీ వర్గీకర ణకు చట్టబద్ధత చేసి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఈరోజు ఎస్సీ వర్గీకరణ న్యాయమైన డిమాండ్ అని సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిన దానిని దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం తక్షణమే భారతదేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల్లో ఏబిసిడి వర్గీకరణ అమలయ్యేలా చూడాలని అలాగే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ను అనుసరించి ఇటీవలే ప్రకటించిన ఉద్యోగ నోటిఫికేషన్లలో ఆర్డినెన్స్‌ని తీసుకొచ్చి ఎస్సి ఏబిసిడి వర్గీకరణను అమలు చేయాలని కవులు రచయితలు గాయకులు ఇంటలెక్చువల్ మేధావులు,కళా సంఘాలు రచయితల సంఘాలు, విద్యార్థి సంఘాలు ప్రజా సంఘాల తరపున డిమాండ్ చేస్తున్నామని వారు తెలిపారు. భారతదేశ సర్వోన్నత న్యాయస్థానం చరిత్రత్మకమైన తీర్పు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని వారన్నారు.

# ముఖ్యమంత్రి మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి

**మెదక్ ప్రతినిధి ఆగస్టు 1 (నినాదం న్యూస్):** మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో గులాబీ దళం భగ్గుమన్నది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల ఎమ్మెల్యే ల పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనుక్కు తీసుకోవాలని బారాస నేతల డిమాండ్ చేశారు. నర్సాపూర్ నియోజకవర్గంలోని బారాస క్యాంపు కార్యాలయం నుండి బారాసనేతలు ర్యాలీగా హైదరాబాద్ మెదక్ ప్రధాన రహదారిపై బయట నుంచి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యుండి మహిళలను కించపరిచే విధంగా వాక్యాలు చేయడం సరైనది కాదని, ఒక ముఖ్యమంత్రి ఇలాంటి మాటలు అనడం సమాజంలోని మహిళని చిన్నచూపు చూసే విధంగా ఉందని, మహిళలందరికీ ముఖ్యమంత్రి బహిరంగ క్షమాపణ చెప్పాలని అన్నారు. తదనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.



# రోడ్డు కోసం తన భూమిని లాగుతున్నారని రైతు ఆవేదన

**-ఇదేమిటి అనగా అడగ్గా దౌర్జన్యానికి పాల్పడుతున్న అధికారులు, కాంట్రాక్టర్**





**పాలేరు ఆగస్టు 1(నినాదం న్యూస్):** కావాలనే రోడ్డు కాంట్రాక్టర్ మాపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నాడు నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామానికి చెందిన రైతు ఆవేదన వ్యక్తపరిచాడు.ఎక్కడైనా రహదారి నిర్మించే సమయంలో గతంలో ఉన్న రహదారిని దృష్టిలో పెట్టుకొని ఇరువైపులా సమానంగా భూమిని స్వీకరించాల్సిన అవసరం ఉంటది కానీ చెన్నారం నుండి జక్కేపల్లి వేసే రహదారిలో కాంట్రాక్టర్ దౌర్జన్యానికి పాల్పడుతున్నట్లు మద్దినేని సీతారాములు అనేరైతు ఆవేదన వెలిబుచ్చాడు. రైతుభూమిని అనుమతి లేకుండానే దౌర్జన్యంగా రోడ్డుకు వాడుకుంటూ మరియు రైతు పొలంలో 20 టేక్ చెట్లను రెండు మామిడి చెట్లను జెసిపి సహకారంతో తొలగించి రైతును భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు రైతు కాంట్రాక్టర్ ని ఇదేమిటి అని అడగ్గా నాకు రెవెన్యూ వాళ్లు మ్యాప్ ఇచ్చారు ఆ మ్యాప్ ప్రకారం నేను వెళ్తానంటూ గవర్నమెంట్ భూమి వదిలేసి పట్టా భూమిలోకి దౌర్జన్యంగా వచ్చి పని కొనసాగించటం వెనకాల ఉన్న అంతరార్థం ఏమిటి అని రైతులు ఆరోపిస్తున్నారు. రహదారి నిర్మించు సమయంలో ఎక్కడైనా టేకు చెట్లను మరియు మామిడి చెట్లను తొలగించాలంటే ఆర్ అండ్ బి వాళ్లు ఫారెస్ట్ అధికారులకు తెలియపరచాలి తర్వాత తర్వాత ఫారెస్ట్ వాళ్లు ఎమ్యూనికేషన్ చేసి వివరణ ఇవ్వడం జరుగుతుంది. కానీ ఇక్కడ మాత్రం ఆర్ అండ్ బి వాళ్లకి ఈ విషయం తెలిసినట్టుగా అనిపించట్లేదు కానీ ఫారెస్ట్ సమాచారం ఇవ్వకుండా ఆర్ అండ్ బి వాళ్ళు సొంత నిర్ణయం తీసుకొని కాంట్రాక్టర్ తో కలిసి నిబంధనలకు విరుద్ధంగా రైతు పొలంలో ఉన్న 20 టేకు చెట్లను కాయలు కాసే మామిడి చెట్లను తొలగించడం జరిగింది. కానీ ఈ విషయంలో ఎమ్మార్వో కి మరియు ఫిర్యాదు చేసిన ఎమ్మార్వో రేపు వస్తా మా పోస్తా నాకు చాలా పనులు ఉన్నాయి పరిశీలిస్తాంటు కాలయాపన చేస్తున్నాడు అని రైతు ఆరోపిస్తున్నాడు ఇలా ఏకపక్షంగా వ్యవహరించే కాంట్రాక్టర్ పై తక్షణమే చర్యలు తీసుకొని అధికారులు నాకు న్యాయం చేయాలంటూ తన గోడును వెళ్లబోసుకున్నాడు.

# గౌరవెల్లి పనులకు గ్రీన్ సిగ్నల్

**-మంత్రి పొన్నం చొరవతో కేటాయింపు**
**-క్యాబినెట్ నిర్ణయం పై కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్ హర్షం**



**భీమదేవరపల్లి ఆగస్టు 01(నినాదం న్యూస్):** గత పది ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురైన హుస్నాబాద్ నియోజవర్గం లో ఉన్న గౌరవెల్లి ప్రాజెక్టుకు స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో చక చక పనులు పూర్తవుతాయని కాంగ్రెస్ మాజీ మండలాధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్ అన్నారు. గురువారం గౌరవెల్లి ప్రాజెక్టు పెండింగ్ పనులపై రాష్ట్ర క్యాబినెట్ లో తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. గౌరవెల్లి ప్రాజెక్టుతో పాటు ఎస్సార్ ఎస్పీ, ఐఎఫ్ఎస్సి లోని ప్యాకేజీ నంబర్-7 లోని పెండింగ్ పనులు పూర్తి చేయడానికి రూ.437 కోట్లు ప్రభుత్వం కేటాయించిందన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తయితే లక్ష, 6 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని స్పష్టం చేశారు. ప్రాజెక్టు పై గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని, ప్రాజెక్టు పనులు నత్తనడకన సాగాయని ఆరోపించారు. గతంలో పిసిసి చీఫ్ హోదాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గౌరవెల్లి ప్రాజెక్టును సందర్శించారని, కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉండి ప్రాజెక్టును సందర్శించినప్పుడు కుర్చీ వేసుకుని ప్రాజెక్టు పూర్తి చేస్తానన్న కేసీఆర్ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ప్రాజెక్టు పూర్తి కోసం మంత్రి పొన్నం ప్రభాకర్ అహర్నిశలు కృషి చేశారని అన్నారు. త్వరలో గౌరవెల్లి ప్రాజెక్టు తో హుస్నాబాద్ నియోజవర్గంలో గోదావరి నీళ్లు చేరి పాడిపంటలతో సస్యశ్యామలం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## అంజన్నను దర్శించుకున్న పృథ్వీరాజ్



**మల్యాల ,ఆగస్టు 1( నినాదం న్యూస్)** ప్రముఖ హాస్యనటుడు, జనసేన పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పృథ్వీరాజ్ గురువారం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు శ్రీ స్వామివారి ప్రసాదాన్ని, స్వామివారి శేష వస్త్రాన్ని కప్పి ఆశీర్వదించారు. అనంతరం బిజెపి మల్యాల మండల శాఖ ఆధ్వర్యంలో పృథ్వీరాజ్ ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మల్యాల మండల శాఖ అధ్యక్షుడు నేరెళ్ల శ్రావణ్, గాజుల మల్లేశం ,కొక్కెర మల్లేశం యాదవ్, బొడిగే సురేష్, పొనగంటి గౌతం , ఆగంతపు నవీన్ తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు పై బైఠాయించిన భారాస నేతలు

**కరీంనగర్ ఆగస్టు 1(నినాదం న్యూస్):** మహిళా ఎమ్మెల్యేలా పట్ల సి ఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా భా రా స పార్టీ, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు ఎండపల్లి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమాన్ని గురువారం చేయగా పోలీసులు అడ్డుకున్నారు.దీంతో రాష్ట్ర రహదారిపై బైఠాయించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.. అనంతరం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సింహాచలం జగన్ మాట్లాడుతూ..తెలంగాణ ఆడబిడ్డలను నిండు అసెంబ్లీలో అవమానపరిచే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలు భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇలా మహిళలను అగౌరవ పరిచే విధంగా ఉండకుడదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గా ఉండి ఇలా మాట్లాడడం సరైంది కాదని ప్రతి పక్షంలో ఉన్నప్పుడు మాట్లాడిన మాటలేంటి..? ఇప్పుడు మాట్లాడుతున్న మాటలేంటని ఆయన అన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలు ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. అదేవిధంగా ఆడబిడ్డలను అవమానించిన వారికి వారి ఉసురు తప్పకుండా తాకుతుందని, క్షమాపణ చెప్పే వరకు కూడా బీఆర్ఎస్ పార్టీ పక్షాన తమ పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భా రా స మండల అధ్యక్షులు సింహాచలం జగన్,గాజుల మల్లేశం మాజీ ఎంపీటీసీ రాజారాంపల్లి, పండిల్లా రాజిరెడ్డి, వనం రమణయ్య, మ్యాకల అంజి, ఉప్పు రాజయ్య, గంధం తిరుపతి గంగాధరీ శేఖర్ మారం జగన్మోహన్ రెడ్డి, యం డి రియాజ్, దుర్గం కృష్ణ, తిరుపతి,రాజయ్యా, రాజు తిరుపతి, అంజయ్య అనిల్,జానీ, రాము, రాజు,తిరుమల్లేష్ నరేష్,వెంకటేష్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల నిర్వహణ..



**చొప్పదండి ఆగస్టు 1 (నినాదం న్యూస్):** ఆగస్టు 1నుండి 7వరకు జరిగే తల్లిపాలా వారోత్సవాలలో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గురువారం రోజున కట్నాపల్లి అంగన్వాడీ కేంద్రంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్ వైజర్ రమాదేవి, పల్లె దావఖానా డాక్టర్ సునీత, కార్యదర్శి స్వరూప, అంగన్వాడీ టీచర్ పుష్ప, ఆయా లు, ఆశ వర్కర్లు, తల్లులు హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో ముర్రుపాలా ప్రాముఖ్యత కేవలం 6నెలల వరకు, తల్లి పాలు 6నెలల నిండిన తరువాత అనుబంధ ఆహారం మొదలు పెట్టి 2సంవత్సరాల వరకు తల్లి పాలు కొనసాగించాలన్నారు. పోషకాహార ప్రాముఖ్యత, వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత, నార్మల్ ప్రసవాల పై అవగాహనా కల్పించారు.

## నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో



**గరిడేపల్లి ఆగస్టు 01(నినాదం న్యూస్):** గరిడేపల్లి ఎంపీడీవోగా రత్నల సరోజ నూతనంగా భాధ్యతలు స్వీకరించారు.నల్గొండ జిల్లా నేరేడుగొమ్ము నుంచి ఆమె బదిలీ అయ్యారు.ఇక్కడ ఇంచార్జిగా బాధ్యతలు స్వీకరించిన శ్యాంసుందర్ స్థానంలో ఈమె ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని,ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని ఆమె పేర్కొన్నారు

## తిరుమలగిరి నూతన ఎస్ఐగా సురేష్




**తుంగతుర్తి,ఆగస్టు1 (నినాదం న్యూస్):** తిరుమ లగిరి మండలం పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా వి.సురేష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై సురేష్ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.

## అనంతగిరి ఇంచార్జ్ ఎంపీడీవోగా షేక్ సుష్మ

**కోదాడ,ఆగస్టు 1(నినాదం న్యూస్):** అనంతగిరి మండల నూతన ఇంచార్జ్ ఎంపీడీవో గా షేక్ సుష్మ బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం అనంతగిరి మండలంలో ఇంచార్జ్ ఎంపీడీవో , ఎంపీ ఓ గా విధులు నిర్వర్తించిన తుమ్మల నాగేశ్వరరావు పదవి విరమణ పొందారు. వారి స్థానంలో రెగ్యులర్ ఎంపీఓగా, ఇంచార్జ్ ఎంపీడీవో గా వికారాబాద్ జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న సుష్మాను అనంతగిరి మండలానికి బదిలీ చేశారు.